# కోవర్టు రాజకీయాలకు మారుపేరు వేనేపల్లి, ఉత్తమ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, పక్కన ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి

- స్వార్థ ప్రయోజనాల కోసం కన్నతల్లి లాంటి బీఆర్ఎస్‌కు ద్రోహం
- ముచ్చటగా మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్, అక్టోబర్ 25 : కోవర్టు రాజకీయాలకు మారుపేరు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విమర్శించారు. అనంతగిరి మండలంలోని శాంతినగర్‌లో గల బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి నివాసంలో ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి మాట్లాడారు. ఈ నెల 29న చేపడుతున్న సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలో వర్తమాన రాజకీయ పరిస్థితులపై ఘాటుగా స్పందించారు. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు కన్న తల్లి వంటి పార్టీకి ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు అధికారంలో ఉండి ప్రజా ధనాన్ని సూట్ కేసుల్లో నింపుకొని పోయింది ఉత్తమ్ కాదా అని విమర్శించారు. కోదాడలో పేకాట క్లబ్బులు, మూడు ముక్కల ఆట, మద్యం సిండికేట్, చేపల చెరువు, పిచ్చి సారా, లాడ్జి వ్యాపారాలు నడిపింది ఉత్తమ్ కాదా అని మండిపడ్డారు. తాను గెలిచాక ఐదేండ్లు ప్రజల మధ్య ఉండి ఎంతో అభివృద్ధికి చేసినట్లు తెలిపారు. దేశానికే ఆదర్శంగా ఉన్న సీఎం కేసీఆర్ పథకాలు గడపగడపకూ అందుతాన్నాయన్నారు. ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ కొట్టి పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం ఎన్నికల ఇన్‌చార్జి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ అధికారానికి దూరమైన కొంత మంది స్థానిక శాసన సభ్యుడిపై దుష్ప్రచారాలు చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో అనేక సర్వేలు చేయించి అన్ని సర్వేల్లో ప్రజల వెంట ఉన్న బీసీ నేత మల్లయ్యయాదవ్‌కు టికెట్ ఇచ్చి ఆశీర్వదించారన్నారు. పార్టీలో పదవులు అనుభవించి వీడిన వారికి తగిన గుణపాఠం చెప్తారన్నారు. అసంతృప్తితో నేతలతో మంత్రి కేటీఆర్ మాట్లాడి సర్దిచెప్పినట్లు తెలిపారు. శశిధర్‌రెడ్డికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వద్ద మంచి పేరుందన్నారు. సీఎం కేసీఆర్ సభకు జనం భారీగా తరలిరావాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ 2018లో వేనేపల్లి చందర్‌రావు వల్లే పార్టీ టికెట్ కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. 3 నెలల క్రితం సైతం మళ్లీ బీఆర్ఎస్ కోదాడ టికెట్ తనదేనని చందర్‌రావు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి ఎంతో జరిగిందని, పార్టీ వీడడానికి మనసు ఒప్పుకోలేదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు కోదాడలో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్ గెలుపునకు కృషి చేస్తానన్నారు. పార్టీ వీడిన వారు సైతం తిరిగి రావాలని కోరారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీని గెలిపించి తన సత్తా చూపిస్తానన్నారు. ఈ నెల 29న కోదాడ పట్టణంలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అజయ్‌కుమార్, కాసాని వెంకటేశ్వర్లు, ఏలూరి వెంకటేశ్వర్లు, శీలం సైదులు, పాలడుగు ప్రసాద్, సతీశ్, నాయకులు పాల్గొన్నారు.



బేతవోలులో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

## బేతవోలులో కబడ్డీ పోటీలు ప్రారంభం

చిలుకూరు, అక్టోబర్ 25 : దసరా పండుగ సందర్భంగా న్యూ నెమ్మాది గురవయ్య మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని బేతవోలు గ్రామంలో 5రోజుల పాటు నిర్వహించే ఆల్ ఇండియా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను సర్పంచ్ వట్టికూటి చంద్రకళానాగయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయన్నారు. క్రీడలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ బిట్టు అనంతయ్య, ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబు, యూత్ అధ్యక్షుడు నాగరాజు, నిర్వాహకులు పాల్గొన్నారు.



ఇందిర వృద్ధాశ్రమంలో ఫ్యాన్లు, బియ్యం పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు రోజారమణి

## అనాథ, వృద్ధ ఆశ్రమాలకు సాయం

కోదాడ టౌన్, అక్టోబర్ 25 : దసరా పర్వదినం సందర్భంగా పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇర్ల రోజారమణి, నారాయణ రెడ్డి దంపతులు పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రంలో, మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిర వృద్ధ అనాథ ఆశ్రమంలో బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు, ఫ్యాన్లు, పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతోనే మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు, దాతలను అభినందించారు. కార్యక్రమంలో బాదె రామారావు, శ్రీ విద్య, కోలా శ్రీనివాస్‌రావు, గుర్వయ్య, లక్ష్మీనారాయణ, భారతి, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి, విజయమ్మ పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- పార్టీ మండలాధ్యక్షుడు సర్వయ్య

చందంపేట, అక్టోబర్ 25 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ ఎమ్మెల్యేగా మరోసారి రమావత్ రవీంద్రకుమార్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ చందంపేట మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపును కాంక్షిస్తూ బుధవారం మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలోని అంకాలమ్మ దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి, మోత్యతండా, బొల్లారం, యల్మలమంద, పాత కంబాలపల్లి, కంబాలపల్లి, పొగిళ్ల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్‌నాయక్, మున్నయ్యయాదవ్, రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, అనంతగిరి, లక్మ్మానాయక్, మహాలక్ష్మయ్య, శవ్వ నారాయణ, పచ్చిపాల అంజయ్య, పార్వతీమకట్ లాల్, దేవానాయక్, రవి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

మాల్, అక్టోబర్ 25 : మండలంలోని కుర్మేడు గ్రామానికి చెందిన బుషిపాక బాలయ్య, గొల్లపల్లి గ్రామానికి చెందిన నల్లవెల్లి రామచంద్రి బుధవారం మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి వారి ఇండ్లకు వెళ్లి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. బీసీసెల్ మండలాధ్యక్షుడు అండెకారు అశోక్ రూ.5వేలు అందించారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- ఎంపీపీ చింతా కవితారెడ్డి



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ చింతా కవితారెడ్డి

కోదాడ రూరల్, అక్టోబర్ 25 : పట్టణంలో ఈ నెల 29న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఎంపీపీ చింతా కవితారెడ్డి కోరారు. మండలంలోని కూచిపూడి తండాలో గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను అధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత మండలంలోని నల్లబండగూడెం షిర్డీ సాయి మందిరంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాసాని శ్రీనివాస్, ఎంపీటీసీలు శంకర్‌శెట్టి కోటేశ్వర్‌రావు, యరమాల క్రాంతి, మండల సమన్వయకర్తలు గంటా శ్రీనివాస్‌రావు, జమ్మలమూడి నారాయణరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే.ఉద్దండు, మండల ఉపాధ్యక్షులు బాలబోయిన వేలాద్రి, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, కొండా సైదులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సిరెడ్డి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నడిగూడెం, అక్టోబర్ 25 : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి కోరారు. మండలంలోని బృందావనపురంలో బుధవారం నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే మరోసారి బీఆర్ఎస్‌ను అధికారంలో తీసుకొస్తాయన్నారు. కార్యక్రమంలో బడేటి చంద్రయ్య, అనంతుల ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ పుట్టా రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని ఉపేందర్ పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

గరిడేపల్లి, అక్టోబర్ 25 : దసరా పండుగ సందర్భంగా మండలంలోని పొనుగోడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు సర్పంచ్ జోగు సరోజినీపిచ్చిరెడ్డి బుధవారం బహుమతులు అందించారు. ప్రథమ బహుమతిని అంబేద్కర్ లయన్స్ క్లబ్ హుజూర్‌నగర్‌కు రూ.30,016 దాత అంకిరెడ్డి ఫౌండేషన్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ద్వితీయ బహుమతిని ఫ్రెండ్స్ యూత్ పొనుగోడుకు రూ.20,016 దాత జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ దాతలు జోగు శ్రీనివాస్‌రెడ్డి, అరవిందరెడ్డి, తృతీయ బహుమతి ఉట్లపల్లికి రూ.15,016, చతుర్ద బహుమతి కొత్తగూడెం తండాకు రూ.10,016లతో పాటు జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమాజం రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్

మోతె, అక్టోబర్ 25 : దివ్యాంగుల సమాజం రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ అన్నారు. మండలంలోని బుర్కచర్లలో బుధవారం నిర్వహించిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులు ఐక్యం గా ఉండి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు పిడమర్తి సైదులు, సుధాకర్, నర్సయ్య, వెంకన్న, భిక్షం, రాములు, సురేశ్, నాగలక్ష్మి, కరుణ, వీరమ్మ, వెంకటమ్మ, విజయ, చంద్రయ్య, నర్సయ్య, ఉప్పలయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అవగాహన కలిగి ఉండాలి

మునగాల, అక్టోబర్ 25 : పోలింగ్ కేంద్రాలపై బీఎల్‌ఓలు అవగాహన కలిగి ఉండాలని తాసీల్దార్ ఆంజనేయులు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## బెల్టు దుకాణంపై దాడి మద్యం స్వాధీనం

కోదాడ రూరల్, అక్టోబర్ 25 : మండలంలోని కాపుగల్లు గ్రామంలో అనుమతులకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న దుకాణంపై బుధవారం రూరల్ పోలీసులు దాడులు చేశారు. దాడుల్లో 20 కోర్టర్లు, 6 బీర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.